13న ఓటర్లకు ర్యాపిడో ఉచిత సేవలు

సిటీబ్యూరో, మే 6 (నమస్తే తెలంగాణ): అందరూ ఓటు వేయాలనే నినాదంతో మే 13న ఓటింగ్ రోజు ఓటర్లకు ఆన్‌లైన్ ట్యాక్సీ సేవల సంస్థ ర్యాపిడో ఉచిత రవాణా సేవలను అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి పవన్ గుంటుపల్లి తెలిపారు. ఈ మేరకు మే 13న ఓటర్లు 'వోట్ నా ' కోడ్‌ను ఉపయోగించి ర్యాపిడో యాప్‌లో ఉచిత రైడ్‌లను పొందవచ్చని సూచించారు. ఈ మేరకు 100 కంటే ఎక్కువ నగరాల్లో 10 లక్షల మంది కెప్టెన్‌లను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఉచితంగా ఆటో, క్యాబ్ రైడ్‌లు అందుబాటు లో ఉంటాయని, ఇతర ఓటర్లకు బైక్ ట్యాక్సీల్లో ఉచిత రైడ్‌ను కల్పిస్తాయని వివరించారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

నెక్కొండ, మే 6: నెక్కొండలో ఎంపీడీవో కార్యాలయ సమీపంలో నెక్కొండకు చెందిన మాచర్ల శ్రీహరి సోమవారం రైలు పట్టాలు దాటుతుండగా, ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. శవ పంచనామా చేసి, మృతుడి కుమారుడు రఘుమోహన్‌కు మృతదేహాన్ని అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'స్థలాన్ని కాపాడాలి'

నర్సంపేట, మే 6 : నర్సంపేటలో దొడ్డ మోహన్‌రావు ప్రభుత్వానికి అప్పగించిన స్థలాన్ని కొందరు కజ్జా చేసి, అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, దీన్ని అడ్డుకోవాలని దళిత, బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు కల్లెపెల్లి ప్రణయదీప్‌మాదిగ, రాజుయాదవ్ మాట్లాడుతూ దొడ్డ మోహన్‌రావు తన ఇల్లు, స్థలాన్ని నీటిపారుదల శాఖకు అప్పగించారన్నారు. ఇది శిథిలావస్థలో ఉండడంతో ఈ స్థలంలో నీటిపారుదల శాఖ అధికారులు కొత్త భవనం నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీంతో కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు భవనంపై కన్నెసి తలుపులను తీసుకొని వెళ్తున్నారని, స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకుని స్థలాన్ని కాపాడాలని కోరారు. శ్రీరామోజు మురళి తదిరులు పాల్గొన్నారు.

140 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కమలాపూర్, మే 6 : మండలంలోని గూనిపర్తి వద్ద రేషన్ బియ్యం లారీని పట్టుకున్నట్లు సీఐ హరికృష్ణ సోమవారం తెలిపారు. నడికూడ మండలం చర్లపల్లికి చెందిన తుర్పాటి ఐలయ్య, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం చెల్పూర్‌కు చెందిన నగునూరి రాకేశ్ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీ చేసి, 140 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు వివరించారు.

'వేతనాలు విడుదల చేయాలి'

పోచమ్మమైదాన్, మే 6 : జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మార్చి, ఏప్రిల్ వేతనాలను, 7 నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేశ్ ఖన్నా సోమవారం కోరారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని, ప్రతి నెలా 5న వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, IDA ESURATHNAM (Old Name) R/o. H No.1-9-1431, Deen Dayal Nagar, Hunter Road, Hanumakonda, Warangal-506001. TS. Here by declare that I Have changed my name As **EDA YESU RATHNAM** (New Name) S/o.EDA YOBU
NT-334260

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


హసన్‌పర్తి : చింతగట్టులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దివ్యారాణి

పోచమ్మమైదాన్ : 37వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాశీబుగ్గ : 19వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత కేతిరి రాజశేఖర్

ఐనవోలు : ఉపాధిహామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అసలైన ఉద్యమకారుడిని నేనే..

- అరూరి, కడియం ద్రోహులు
- బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్
- ఊరూరా జోరుగా ప్రచారం

న్యూశాయంపేట, మే 6 : అరూరి, కడియం ద్రోహులని, తాను నిఖార్సైన తెలంగాణ ఉద్యమ బిడ్డను అని బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. సోమవారం హంటర్ రోడ్ డీ కన్వెన్షన్ హాల్‌లో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన గ్రేటర్ వరంగల్ పలు డివిజన్ల బీఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ పదేళ్లు పదవులు అనుభవించిన అరూరి, కడియం వరంగల్ ప్రజలను ఎన్ని ఇబ్బందులకు గురిచేశారో అందరికీ తెలుసన్నారు. పార్టీని మోసం చేసిన వ్యక్తులకు ఈ ఎన్నిక గుణపాఠం కావాలన్నారు. పోలీసులు అనవసరంగా ఇబ్బందులకు గురిచేస్తే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారిపై చర్యలు తీసుకునేలా చూస్తానన్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించాలని, తన గెలుపు వరంగల్‌లో చారిత్రాత్మకంగా నిలిచిపోవాలన్నారు. ఒక కుచేలుడికి పార్లమెంట్‌లో అడుగుపెట్టే అవకాశం అందరి ఆశీర్వాదంతో వస్తుందన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్, ఆవాల రాధికారెడ్డి, రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ లలితాయాదవ్ పాల్గొన్నారు.

న్యూశాయంపేట : సమావేశంలో మాట్లాడుతున్న మారెపల్లి సుధీర్‌కుమార్

వర్ధన్నపేట : పొలాల వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

65వ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం

హసన్‌పర్తి : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు ఖాయమని 65వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ దివ్యారాణీ రాజునాయక్ అన్నారు. చింతగట్టులో బీఆర్ఎస్ గెలుపు కోసం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగరాజు, సాగర్, రాజేంద్ర ప్రసాద్, రమేశ్, బీఆర్ఎస్ శేణులు పాల్గొన్నారు.

37వ డివిజన్‌లో..

పోచమ్మమైదాన్ : బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ 37వ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. తూర్పుకోట, మధ్యకోట, మైనార్టీ కాలనీ, పడమరకోట, జంగాల కాలనీ, గిరిప్రసాద్ నగర్, ఎంఎంనగర్‌లో ఇంటింటా తిరిగారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సువర్ణా సురేశ్, మాజీ కార్పొరేటర్ బిల్లా కవితా శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షుడు విజయ్, ధర్మరాజు, శ్రీధర్‌రెడ్డి, ఉమేశ్, అరుణ్, వాసుదేవ్, సతీశ్, రమాదేవి, ఎల్లయ్య, నవీన్, సన్నీ పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో..

కాశీబుగ్గ : కాశీబుగ్గ 19వ డివిజన్‌లోని 74, 75, 76, 77వ బూత్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరి రాజశేఖర్, క్యాతం రంజిత్, బానోత్ కిరణ్‌నాయక్, కిశోర్, రాజు, నోముల మహేందర్, మల్లయ్య, సమ్మక్క, సరోజన, వినమల, అభిషేక్, చిరంజీవి, హరీశ్, పాపయ్య, రాజ్ కిరణ్, బాలు, వరుణ్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : బీఆర్ఎస్ నాయకులు పట్టణ సమీపంలోని పంట పొలాల్లో పనిచేస్తున్న రైతులు, కూలీల వద్దకు వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే మండలంలోని దమ్మన్నపేటలో మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి ఆధ్వర్యంలో ఉపాధి కూలీలను ఓటు వేయాలని కోరారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, పట్టణానికి చెందిన నాయకులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఐనవోలు మండలంలో..

ఐనవోలు : మండలంలోని ఐనవోలు, పున్నేల్, పెరుమాండ్లగూడెం, కొండపర్తి, వనమాలకనపర్తి, ముల్కలగూడెం, పంథిని, నందనం, లింగమోరిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. మండల కేంద్రంలో ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్‌అలీ, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు, మండల నాయకులు పట్టాపురం ఎల్లగౌడ్, తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, దేవదాసు, సుదర్శన్, కుమార్, రాజు, చందర్, రాజు, రమేశ్, పుష్ప, బాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపోతోనే తెలంగాణకు న్యాయం

ఖానాపురం,మే 6 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఖానాపురం, మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, కొత్తూరు, రాగంపేట, ధర్మరావుపేట గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి మహబుబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మండల అధ్యక్షుడు మహాలక్ష్మీవెంకటనర్సయ్య, బాలు పాల్గొన్నారు.

రాగంపేటలో కూలీలను ఓటడుగుతున్న ఎంపీపీ

'ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలి'

నల్లబెల్లి, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బానోత్ సారంగపాణి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అత్యధిక మెజార్టీతో గెలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ పార్టీ కన్వీనర్ ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ జయరావ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు శ్రీనివాస్‌గుప్త, శ్రీనివాస్‌గౌడ్, వేణు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

తండ్రీకూతుళ్ల ఆత్మహత్యాయత్నం

తండ్రి మృతి, విషమంగా కూతురి ఆరోగ్యం

పరకాల (నడికూడ), మే 6 : చదువుకోవాలని తండ్రి మందలించడంతో కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించగా, ఆవేశంతో తండ్రీ పురుగుల మందు తాగాడు. ఈ ఘటనలో తండ్రి మృతి చెందగా, కూతురు దవాఖానలో చికిత్స పొందుతోంది. స్థానికుల కథనం ప్రకారం నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గాదె కుమారస్వామి(45) కూతురు శ్రీవిద్య ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయింది. కాగా, సప్లిమెంటరీ పరీక్షలకు మంచిగా చదువుకోవాలని తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీవిద్య పురుగుల మందు తాగింది. అక్కడే ఉన్న కుమారస్వామి కూడా పురుగుల మందు తాగాడు. దీంతో కుమారస్వామి మృతి చెందగా, శ్రీవిద్యను దవాఖానకు తరలించారు. ఆమె ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు

గణేశా ఎకోపెట్ కంపెనీ బాధితుల ఆవేదన

గీసుగొండ, మే 6 : గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని గణేశా ఎకోపెట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రైవర్లు, వర్కర్లు, ఇంజినీర్లుగా పని చేస్తున్న తెలుగు వారిని ఎలాంటి కారణాలు లేకుండా ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు పార్కులో విలేకరులకు తమ గోడు వినిపించారు. కంపెనీ ప్రారంభం నుంచి తమతో యాజమాన్యం 16 గంటలు పని చేయించుకున్నదని తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కలిసి తమ గోడు వివరించగా, ఆయన కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి 8 గంటలు పనిచేసేలా యాజమాన్యాన్ని ఒప్పించారన్నారు. అప్పటి నుంచి యాజమాన్యం తమపై కక్షగట్టి ఎలాంటి కారణాలు లేకుండా ఇప్పటికే 10 మంది డ్రైవర్లతో పాటు ఇంజినీర్‌ను తొలగించారని తెలిపారు. అలాగే, పే స్లిప్పులు, సర్వీస్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడంలేదన్నారు. ముందుగానే రాజీనామా లేఖ రాయించుకొని అకారణంగా తొలగిస్తున్నారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని బాధితులు రాజశేఖర్, సిద్ధు, గురునాథ్, గోపీనాథ్, ఉదయ్, రామకృష్ణ, కరుణాకర్ కోరుతున్నారు.

10న ఉచిత వైద్యశిబిరం

హనుమకొండ చౌరస్తా, మే 6 : ఈ నెల 10న హనుమకొండ చౌరస్తా సమీపంలోని పద్మాక్షి పాలిక్లినిక్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ లక్ష్మణ్‌కుమార్, కార్డియాలజిస్ట్ పీవీ అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్యాటీ లివర్ స్థాయిని తెలుసుకునేందుకు ఫైబ్రోస్కాన్ అనే రూ.5 వేల విలువైన పరీక్ష ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. 99559 96166, 91338 93360 నంబర్లలో పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకుడు రఘుపతిరావు తెలిపారు.

నామినేషన్‌కు బీఆర్ఎస్ నేతలు తరలిరావాలి

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి

హనుమకొండ, మే 6 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మంగళవారం నల్లగొండలో దాఖలు చేయనున్న నామినేషన్ ప్రక్రియకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్స్ పెద్ద సంఖ్యలో తరలి రావాలని అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్ రోడ్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌కు చేరుకోవాలని అక్కడి నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తామని రాకేశ్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, మే 6 : అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం, జాన్‌పాక గ్రామాల్లో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో వచ్చి నాలుగు నెలలవుతున్నా ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇప్పుడు రైతు కళ్లల్లో కన్నీళ్లు కనిపిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ద్రోహులకు, తెలంగాణ ఉద్యమకారుడి మధ్య వరంగల్ లోక్‌సభ ఎన్నిక జరుగుతున్నదని, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మోసాలు, ఆగడాలను అడ్డుకోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, నాయకులు సంజీవ, చింతం సదానందం, గోలి రాజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

బీఆర్ఎస్‌కు మోసం చేయడం తెలియదు : పెద్ది

నర్సంపేట, మే 6 : బీఆర్ఎస్‌కు అబద్ధాలు ఆడడం, మోసాలు చేయడం రాదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి మండలం తిమ్మంపేట, మహ్మదాపురం తదితర గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు మనమిచ్చిన అభివృద్ధి ఫలాలు తీసుకొని, కొత్త ఫలాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కార్యకర్తలు వారికి పార్టీ పరమైనసేవ చేయాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి : కలెక్టర్

హనుమకొండ, మే 6 : ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఎనుమాముల మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఆర్డీవోలు నారాయణ, వెంకటేశ్, ఈసీఐఎల్ ఇంజినీర్లను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు ఇచ్చారు. అనంతరం హనుమకొండ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. తహసీల్దార్ బావ్‌సింగ్ పాల్గొన్నారు. కాగా, ఎన్నికలకు సంబంధించి పలు వివరాలను తెలుసుకునేందుకు జిల్లా ఓటర్లకు చాట్ బాట్ (chatbot)ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్యూఆర్ కోడ్ లేదా 9704560805 నంబర్‌లో సంప్రదిస్తే ఓటర్ హెల్ప్‌లైన్‌తో పాటు ఎన్నికలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

కాశీబుగ్గ : ఈ నెల 13న నిర్వహించనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని స్ట్రాంగ్ రూముల వద్ద ఈవీఎంల పక్రియను జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏఆర్‌వోలు ఆశ్వీని తానాజీ వాకడే, దత్తు, తహసీల్దార్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి

పోచమ్మమైదాన్/మడికొండ, మే 6 : పార్లమెంట్ అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను అందజేయాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలిబన్, ధీరజ్ సింగా సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలనలో భాగంగా రెండో విడుత కలెక్టరేట్‌లో రిజిస్టర్లు, ఎక్స్‌పెండేచర్లను అబ్జర్వర్లు తనిఖీ చేశారు. ఈ నెల 10న మూడో దఫా పరిశీలనకు పోటీలో ఉన్న అభ్యర్థులు ఖర్చుల రిజిస్టర్లతో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి పాల్గొన్నారు. కాగా, రాంపూర్‌లోని టీఎస్ బీసీఎల్ డిపోను దిలీబన్, ధీరజ్ సింగా పరిశీలించారు. మద్యం వివరాలను డిపో మేనేజర్ కనకయ్యను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జడ్పీ సీఈవో రాంరెడ్డి, హనుమకొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో

పోచమ్మమైదాన్, మే 6: పార్లమెంటరీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో మంగళవారం నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షోకు కార్యకర్తలందరూ తరలిరావాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కొత్తవాడలోని ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాత్రి చేనేత సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచమ్మమైదాన్‌లో సాయంత్రం జరిగే కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. రోడ్ షో ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పరిశీలించారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

పర్వతగిరి, మే 6 : మండలంలోని చౌటపెల్లి, సోమారం, కల్లెడ, రావూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సోమవారం పరిశీలించారు. రైతులు, సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎం సంధ్య, డీసీఎస్‌వో స్వప్న, డీపీఎం భవాని, ఏపీఎం కృష్ణమూర్తి, సీసీలు రవీందర్‌రాజు, సుధాకర్, కాంతయ్య, రమాదేవి, లారీ కాంట్రాక్టర్ కట్టయ్య, ఎస్ఆర్పీ భాగ్యలక్ష్మి, వీవోఏలు రజిత, అరుణ, సుజాత రాణి, స్రవంతి, కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

గులాబీ కండువా కప్పిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పర్వతగిరి, మే 6 : వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరిలో కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో భారీగా చేరారు. వారికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చెరువుకొమ్ము తండా మాజీ సర్పంచ్ ధరావత్ దేశిరామ్, వడ్లకొండ మాజీ సర్పంచ్ జుట్టుకొండ పెద్ద నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంతంగి సంపత్, రావూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, చెరువుకొమ్ముతండా, ఇస్లావత్ తండా, టుక్యాతండా, బాజుతండాలకు చెందిన లంబాడీలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. తెలంగాణ ప్రయోజనాలు తెలంగాణ హక్కులు కాపాడే